తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 37 | మంగళవారం 03.11. 2026 | పేజీలు :4 | వెల: 2

స్వచ్ఛ ఇంధనంతోనే దేశ ఆర్థిక భద్రత

- శిలాజ ఇంధనాలపై అధిక ఆధారపడటం ప్రమాదకరం
- పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం 300 గిగావాట్లకు చేరువ
- 2025లోనే 50 శాతం శిలాజేతర విద్యుత్ లక్ష్యం సాధన
- భారత్ రెన్యువబుల్ ఎనర్జీ సదస్సులో ప్రధాని మోదీ



రష్యా యుద్ధక్షేత్రంలో ఐదుగురు తెలుగు యువకులు

- ఉద్యోగాల పేరుతో మోసం చేసి యుద్ధంలోకి
- ఫుడ్ ప్యాకింగ్ పనులంటూ నమ్మించిన ఏజెంట్
- స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేడుకోలు



రష్యాలో చిక్కుకున్న ఇద్దరు విశాఖ యువకులు

డ్రగ్స్ కేసులో ఇరికించే యత్నం..

ఏఎస్ఐ సస్పెండ్

- శివసేన నేత ఇంట్లో పరుపు కింద హెరాయిన్
- రహస్య కెమెరాలో రికార్డైన పోలీసు అధికారి చర్యలు
- నేతను అరెస్ట్ చేసిన తర్వాత వెలుగులోకి వీడియో
- ఏఎస్ఐ సుఖ్‌దేవ్ సింగ్‌పై వేటు.. విచారణకు ప్రత్యేక బృందం



4



- ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలి
- మహా పాదయాత్రలో హోంమంత్రి అమిత్ షా పిలుపు
- హైదరాబాద్ వీధుల్లో కదం తొక్కిన కమల దళం
- బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం
- భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

అరాచక పాలనకు స్వస్తి పలకాలి

హైదరాబాద్, నవంబర్ 2 :

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వాన్ని అంతం చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దించేందుకు హైదరాబాద్ గడ్డపై ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీని గెలిపించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'లోక్‌తంత్ర బచావో - అరాచకత హఠావో' నినాదంతో బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన మహా పాదయాత్ర కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో అత్యంత ఉత్సాహభరితంగా

మిగతా 2వ పేజీలో..



క్లీన్, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

- చెత్త సేకరణపై నిర్లక్ష్యం వహించొద్దు
- అవసరానికి అనుగుణంగా గ్రీన్ ట్యాంకర్లు
- ట్రాఫిక్ క్రమబద్ధీకరపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మున్సిపల్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష



హైదరాబాద్ సూర్యోదయ వార్త

హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై దిశానిర్దేశం చేశారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ప్రతిరోజూ ఇంటింటా చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని వివిధ ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు 'ఐలా' అధికారులతో సమన్వయం

మిగతా 2వ పేజీలో..



ఖేలో ఇండియా ఏర్పాట్లపై సీఎం సమీక్ష

- ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ వనరులతో ఏర్పాట్లు
- ఆరు నగరాల్లో 20 వేదికలపై పోటీలు
- నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి ఆదేశం

2



ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌లో ఉచిత శిక్షణ

- అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహణ
- నాన్ స్టెమ్ కోర్సుల విద్యార్థులకూ ప్రత్యేక లెర్నింగ్ ట్రాక్స్
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, నవంబర్ 2 :

రాష్ట్రంలో లక్షమంది విద్యార్థులకు ఉచితంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ప్రభుత్వంపై గానీ, కళాశాలలు లేదా విద్యార్థులపై గానీ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్‌లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్(ఏడబ్ల్యూఎస్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. టాస్క్, ఏడబ్ల్యూఎస్ మధ్య ఇందుకు సంబంధించిన ఒప్పందం సచివాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని 643 టాస్క్

మిగతా 2వ పేజీలో..

కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలు

- మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- రైతులను తప్పక ఆదుకుంటాం
- జిల్లా అభివృద్ధిని పట్టించుకోని రేవంత్ రెడ్డి
- ప్రభుత్వం హాస్పిటల్స్ పై దృష్టి పెట్టాలి
- బీఆర్ ఎస్ ఎల్పీ ఉప నాయకుడు హరీశ్ రావు





తెలంగాణకు బీజేపీ చేసిందేమిటో చెప్పాలి

- విభజన హామీలు, కేంద్ర నిధులపై అమిత్ షాకు ప్రశ్నలు
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏమయ్యాయి?
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ సంబంధాలు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



రెవెన్యూ, అటవీ వివాదాలకు జాయింట్ సర్వేతో ఫుల్‌స్టాప్

- గ్రామస్థాయి నుంచి రెండు శాఖల మధ్య సమన్వయం అవసరం
- జాయింట్ సర్వేను స్వయంగా పర్యవేక్షిస్తా
- ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి

ఒమర్–నిధి వివాహంపై చెల్లదు

- వధూవరులిద్దరూ ముస్లింలై ఉండాలి
- నిధి రజ్దాన్ ఇస్లాంలోకి మారాల్సిందని సూచన
- ఆల్ ఇండియా ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా రజ్వీ



పేదలకు 24 గంటలూ ఉచిత న్యాయసేవలు

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పిలుపు

మార్కెట్లలో ఏఐ విప్లవానికి శ్రీకారం

- డిజిటల్ మార్కెట్ యార్డులతో అక్రమాలకు చెక్
- రైతులకు గిట్టుబాటు ధర, వ్యాపారంలో పూర్తి పారదర్శకతే లక్ష్యం
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

ఐఆర్‌సీ సమావేశాన్ని

జయప్రదం చేయాలి

- 19 నుంచి 22 వరకు జరిగే సమావేశంపై చర్చ
- రోడ్లు, భవనాలు శాఖపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ..

- ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం..
- మంగపేట స్థానిక తహసిల్దార్.తోట రవీందర్



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 02 సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని డీఆర్ సేల్స్ డిపో వద్ద సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో,ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో) తోట రవీందర్ అధికారుల సమక్షంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు.ప్రజా సంక్షేమం,ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో వాటిని ప్రజల గడపగడపకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, డాక్టర్ శ్రీనివాస్,ప్రసాద్,చాద శేఖర్ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, రేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు..

దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ప్రత్యేక శిక్షణ...



ఏటూరు నాగారం. ములుగు జిల్లా నవంబర్ 02- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో భవిత సెంటర్ కు వచ్చే దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి కోసం ఐ ఈ ఆర్ పి లు గృహ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. ఐ ఈ ఆర్ పి లు స్వరూప రాణి. రమేష్. గ్రామంలోనే దివ్యాంగుల ఇళ్లను సందర్శించి. తల్లిదండ్రులకు పిల్లల సంరక్షణ. అవసరమైన సహాయం పై అవగాహన కల్పించారు. దివ్యాంగ పిల్లలు చదవడం. రాయడం. పళ్ళు తోముకోవడం.వంటి రోజువారి పనులను స్వయంగా చేసుకునేలా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు..

జ్వాల చారిటబుల్ ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నిక..

జ్వాల ట్రస్ట్ చైర్మన్ గా కోడెల నరేష్..



మంగపేట. ములుగు జిల్లా.నవంబర్ 02(సూర్యోదయ వార్త)



ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ నూతన కమిటీని ట్రస్ట్ చైర్మన్. కోడెల నరేష్ ప్రకటించారు.– జ్వాల ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్.ప్రధాన కార్యదర్శులుగా మునిగల రాకేష్,బండపెల్లి రవి గౌడ్, .ఉపాధ్యక్షులుగా పుల్లంశెట్టి అజయ్ కుమార్, కస్ప ముకుందం, యర్రంగారి వీరన్ కుమార్,గంగుల చంటి –.కార్యదర్శులుగాపున్నెం భాస్కర్, గోలి నరేష్,నిమ్మల నరేష్ . కోశాధికారులుగా ముప్పారపు రాజు కుమార్, లిక్కి రమేష్, నూతులకంటిఈశ్వర్ చందు.ప్రచారకార్యదర్శులుగాగగ్గూరి మహేష్. మహ్మద్ ఖాజా, మామిల్ల నాగరాజు. గౌరవసలహాదారులుగ–కోలగట్నరేష్ రెడ్డి, చాద మల్లయ్య,ఎండీ గఫార్ ఖాన్, కళ్లెబోయిన సురేష్, సిద్ధంశెట్టి కనకారావ్, కోమరిగిరి కేశవరావు, ఇప్పాల నరేష్ ముప్ప మోహన్ రెడ్డి, సయ్యద్ బాబా, మరియు కార్యవర్గ సభ్యులు గా వడ్లకొండ నాగేందర్ , సాంబశివరావు, నాని, లోహిత్, సిద్ధు, పనెం నర్సింహారావు,ఎర్రావుల కృష్ణ, ఇంతియాజ్, అప్రోజ్, ను ఎన్నుకోవడం జరిగింది...

మల్లంపల్లి ప్రజావాణికి ఒక అర్జీ..

మల్లంపల్లి. ములుగు జిల్లా. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



– ములుగు జిల్లా మల్లంపల్లి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రహీముద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో స్థానిక సమస్యలకు సంబంధించి ఒక అర్జీ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ వినతు లను సంబంధిత విభాగాలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు..

భూ భారతి పోర్టల్లో కర్రెగుట్టల భూములను ఎక్కించాలి

- పెనుగోలు ఆదివాసీల భూములను ప్రాజెక్ట్ లకు కేటాయిస్తే ఊరుకినేది లేదు..
- వలస గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను మోడీకుంట ప్రాజెక్ట్ కు కేటాయించాలి..
- కోనేరు రంగారావు 108 సిఫరాస్సులను అమలు చేయాలి.
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ జాక్..
- కర్రెగుట్టల ప్రాంతం లో నివాసం ఉన్న ఆదివాసీలను పిబిటిజిలుగా గుర్తించాలి

వెంకటాపురం. నూగూరు. ములుగు జిల్లా. నవంబర్ 02(సూర్యోదయ వార్త)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐదో షెడ్యూల్ ప్రాంతం పట్ల , ఆదివాసీల పట్ల వివక్షత చూపిస్తున్నాయని అందుకే నేటికీ అభివృద్ధి కి నోచుకోవడం లేదని ఆదివాసీ సంఘాల జాక్ నాయకులు ఆరోపించారు. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహానికి సర్పంచులు, నాయకులు, ప్రజలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కొమరం భీమ్ ఆశయాలను సాధిస్తాం అని, జల్ జంగిల్ జమిన్ హమారా అని నినదించారు. కొమరం భీమ్ ఉద్యమ స్ఫూర్తి తో హక్కులు, చట్టాల కోసం పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం నాయకులు పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి, యాసం రాజు, తహసీల్దార్ వేణుగోపాల్ కు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 1/59, 1/70 చట్టాలను దశబ్దాలు గా పాలకులు అమలు చేయకుండా వలస గిరిజనేతరులకు వత్తాసు పలుకు తున్నారని మండిపడ్డారు. లక్షలాది ఎకరాల భూములు



వలస ఆదివాసీలు దోచుకుంటే పాలకులు పట్టించుకోక పోవడం దుర్మార్గం అన్నారు. వలస వచ్చిన గిరిజ నేతరులు ఆదివాసీల భూములను దోచుకొని, తమ సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనేతరుల తోపాటు, వారి సంస్కృతి, సంప్రదాయాలు కూడా షెడ్యూల్ ఏరియా కు వచ్చాయని అన్నారు. ఆదివాసీ చట్టాలు ఆదివాసీల వెనకబాటు తనం మాత్రమే కాదు, వారి అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాల ఆధారంగా వచ్చినట్టు తెలిపారు. వందల ఏళ్లుగా ఆదివాసీలు పామునూరు, జెల్లా,డోలి, చెలిమల, తడపల, ముకునూరు గ్రామాల్లో ఉంటే వారికీ ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు అని నాయకులు అన్నారు. విద్య, వైద్యం అందలేదు అన్నారు. వారసత్వం గా వారికీ వచ్చిన భూములు ప్రభుత్వం కాజేయాలనీ చూస్తోందన్నారు. ఆ గ్రామాలను ఆదివాసీలను సంప్రదించ కుండా , పెసా గ్రామసభలు పెట్టకుండా డిజిటైజ్డ్ గ్రామాలుగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. కర్రెగుట్టల పైన ఉన్న భూములకు, అడవికి అసలైన యజమానులు ఆదివాసీలే అన్నారు. వాజేడు లో వందల ఎకరాలు అక్రమంగా సంపాదించి అమెరికా లో ఉంటున్న గిరిజనేతరుల భూములు ఎందుకు రద్దు చేయరని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. పెనుగోలు ఆదివాసీలు గుట్టల మధ్య నివాసం ఉంటుంటే వారికీ ఇప్పటికి రోడ్డు మార్గం లేదని అన్నారు. ఐదో పంచవర్సీక ప్రణాళికలో ఆదివాసీలు



ఎక్కడ ఉంటే అక్కడే అభివృద్ధి చేయాలని చెప్పినట్టు తెలిపారు. జపాన్ దేశంలో ఒక అమ్మాయి పాఠశాలకు వెళ్ళడానికి రైలు మార్గం వేశారు అని, వందల ఏళ్లుగా పెనుగోలు ఆదివాసీలు ఎటువంటి రోడ్డు మార్గం లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. లక్షల కోట్లు ఆదివాసీల అభివృద్ధి కి బడ్జెట్ కేటాయిస్తున్న పాలకులు వాటిని ఖర్చు చేయక పోవడం సిగ్గు చేటు అన్నారు. మోడీ కుంట ప్రాజెక్ట్ కోసం అటవీ శాఖకు పెనుగోలు ఆదివాసీల భూములు లాక్కొవాలని చూస్తున్నారని రెవిన్యూ అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. వలస గిరిజనేతరుల అక్రమణలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను మోడీకుంట ప్రాజెక్ట్ కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. షెడ్యూల్ భూముల పై అధికారం ఆదివాసీలదే అని సుప్రీమ్ కోర్ట్ సమతా జడ్జిమెంట్ లో చెప్పిందన్నారు. 1/70 చట్టానికి రాజ్యాంగ బద్ధత ఉన్నట్లు సుప్రీమ్ కోర్ట్ పేర్కొన్నట్టు వివరించారు. సర్పంచ్ లు తాటి సరస్వతి, రమ్య, రాజేశ్వరి, ఇండ్ల శ్రీను, చేరుకుల రాధ, సుశీల, కన్నయ్య, నల్లేబోయిన ఆదిలక్ష్మి, చంద శిరీష ఆదివాసీ నాయకులు పూనెం ప్రతాప్, ఎట్టి విద్యాసాగర్, కుంజ మహేష్, తాటి రాంబాబు, కంతి వెంకట కృష్ణ, మోడెం నాగరాజు, వాసం నాగరాజు, అజయ్, విజయ్, మనోజ్, ఉప సర్పంచ్ లు చేలే సుజాత, రాజేశ్వరి, కంతి శంకర్ వాజేడు వెంకటాపురం మండలాల ప్రజలు పాల్గొన్నారు..

113 కి. మీ ఐరన్ మ్యాన్ పూర్తి చేసిన ములుగు యువకుడు

క్రీడల్లో రాణిస్తున్న వజ్జా. నిఖిల్ కుమార్.

ములుగు. నవంబర్. 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

రాయినిగూడెం గ్రామానికి చెందిన నిఖిల్ కుమార్ వజ్జా గోవాలో జరిగిన ఐరన్ 70.3 ట్రూయా దా న్ ను విజయవంతంగా పూర్తి చేశారు. 1.9 కిలోమీటర్ల ఈత. 90 కి. మీ సైక్లింగ్. 21.1 కి. మీ పరుగు కలిపి 113 కి.మీ దూరాన్ని అధిగమించి పినిసర్ గా నిలిచారు. ఇప్పటికే పాలు మరధా న్ లు. అల్ట్రా రన్ లు పూర్తిచేసిన ఆయన 2027 ఫ్రాన్స్ లో ఫుల్ ఐరన్ మ్యాన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు..



మోకాలపై కూర్చొని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

ములుగు. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె సోమవారం తో 21 రోజులు చేరుకుంది. ములుగు లోనే మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట దీక్ష చేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. నరహరి. సైకాలజిస్ట్ కిరణ్ కుమార్. ప్రణీత్. నందకిషోర్. విజయ్. తరుణ్. చందన. స్మిత. వరప్రసాద్. శ్రావణ్ కుమార్. సుహానా. నాగమణి. అమీదా బేగం. రమాదేవి. సంధ్యారాణి. పాల్గొన్నారు..



గర్భిణీ స్త్రీలకు పోషకాహారంతో ఆరోగ్య భరోసా!

- అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేస్తున్న బాలమృతం పిల్లలకు వరం..
- గుడ్లు, పాలు, బాలామృతం ప్యాకెట్ల పంపిణీతో పాటు పలు సంక్షేమ వసతులు.

వాజేడు, నవంబర్ 2 (సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండలం రాంపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలు ఉపయోగకరంగా నిలుస్తున్నాయి. గర్భిణీ



స్త్రీలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రం ద్వారా గుడ్లు, పాలు, బాలామృతం ప్యాకెట్లతో పాటు మరెన్నో పోషకాహార సదుపాయాలను అందిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకు, తల్లీబిడ్డల పోషకాహార అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై గర్భిణీ స్త్రీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కుర్సం కళావతి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సదుపాయాలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం తమకు అండగా నిలుస్తూ ఇలాంటి సంక్షేమ పథకాలను నిరంతరం కొనసాగించాలని గర్భిణీ స్త్రీలు కోరుకుంటున్నారు...

ములుగు అసెంబ్లీ ఆర్టీఐ అధ్యక్షుడిగా మందపెల్లి సతీష్

నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు -పసులాది ముఖేష్

సూర్యోదయ వార్త ములుగు, (నవంబర్02)

సమాచార హక్కు చట్టం – 2005 పరిరక్షణ, ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంపొందించడం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్న సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ములుగు అసెంబ్లీ అధ్యక్షుడిగా కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన మందపెల్లి సతీష్ కుమార్ ను నియమించారు.కమిటీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ సూచనలతో ములుగు జిల్లా అధ్యక్షుడు పసులాది ముఖేష్ అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ములుగు అసెంబ్లీ అధ్యక్షుడు మందపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి. సలీమ్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుముల సతీష్ కుమార్ పాల్గొన్నారు..



ప్రతి ఇంటి నుంచి ఒకరు చలో ఉస్మానియా కు రావాలి

భిక్షపతి పిలుపు...

సూర్యోదయ వార్త., మంగపేట,(నవంబర్ 02)



నవంబర్ 15న హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న “హలో నేతకాని – చలో ఉస్మానియా” కార్యక్రమానికి నేతకాని కుల బాంధవులు ప్రతి ఇంటి నుంచి కనీసం ఒకరు పాల్గొని విజయవంతం చేయాలని నేతకాని కుల సంఘం తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గం భిక్షపతి పిలుపునిచ్చారు.మన కుల హక్కులు, సామాజిక న్యాయం, రిజర్వేషన్లలో సముచిత ప్రాతినిధ్యం సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. ఐక్యతతో, క్రమశిక్షణతో ఈ కార్యక్రమంలో పాల్గొని మన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 2025 ఏప్రిల్ 14న తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ తో పాటు జీవో ఎంఎస్ నంబర్లు 9, 10, 99 విడుదల చేసిన నేపథ్యంలో, ఆ నిర్ణయాల వల్ల నేతకాని కులానికి తగిన ప్రాతినిధ్యం లభించలేదని కుల బాంధవులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.కావున ప్రభుత్వం మరోసారి ఈ అంశంపై పునరాలోచన చేసి, నేతకాని కుల జనాభా నిష్పత్తికి అనుగుణంగా తగిన ప్రాధాన్యత, న్యాయమైన రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని కోరారు.

రామప్ప దేవస్థానం హుండీల లెక్కించేందుకు ముహూర్తం ఖరారు...

ఆలయ కార్యనిర్వహక అధికారి (ఈవో)- ఇమ్మడి భాస్కర్.



వెంకటాపూర్. ములుగు జిల్లా. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట లోని ప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప) దేవస్థానం హుండీలను లెక్కించేందుకు నిర్ణయించారు. ఈనెల నవంబర్ 4వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు దేవాలయ ప్రాంగణంలో హుండీలు విప్పి భక్తుల సమర్పించిన కానకలను లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) ఇమ్మడి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు. సిబ్బంది సమక్షంలో ఈ లెక్కింపు ప్రక్రియ జరుగుతుంది..

- నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలి...

ములుగు పౌరసరఫరాల శాఖ అధికారి. షా ఫైజల్ హుసేని..

ములుగు. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలని ములుగు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి. షా ఫైజ ల్ హుసేని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైస్ మిల్లర్లు. హోల్ సేల్ రిటైర్ వ్యాపారులు ధరల పట్టికలను స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల వస్తా బియ్యానికి కిలోకు గరిష్ట రిటైల్ ధరలు బిపిటి " కేఎన్ఎమ్ రకానికి రూ. 66. ఆర్ఎన్ఆర్. తెలంగాణ సో నాకు రూ. 74. జెఎస్ఆర్ రకానికి రూ.. 79 గా నిర్ణయించారు..

సిఈఐఆర్ యాప్ తో 10 సెల్ ఫోన్లు రికవరీ..

గోవిందరావుపేట ఎస్సై. తాజుద్దీన్ .



గోవిందరావుపేట. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సి ఇ ఐ ఆర్ యాప్ ద్వారా కనిపెట్టి అప్పగించినట్లు పస్రా ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి టెక్నికల్ సిబ్బంది వాటి ఉనికిని కనుగొన్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ధైర్యంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు..

చెత్త వేరు చేసే విధానంపై సిబ్బందికి శిక్షణ..

ఎంపీ ఓ. చందులాల్..



ఏటూరు నాగారం. నవంబర్ 02- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నాగారం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎస్ డబ్ల్యూ ఎం రూల్స్.2026. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరుచేసి విధానంపై గ్రామపంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ చందులాల్ మాట్లాడుతూ. తడి చెత్త పొడి చెత్త. శానిటరీ చెత్త. ప్రత్యేక హానికర చెత్తను. వేరు వేరు డబ్బాలో సేకరించే విధానంపై అవగాహన కల్పించామన్నారు..

రైతు వేదికపై కూలిన ఎండి చెట్టు...

అదృష్టం శాత్తు ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు..

ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంపై ఎండిన చెట్టు కూలిపోయింది.. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా చెట్టు విరిగి భవనంపై పడడంతో రేకులు పాక్షికంగా ధ్వంసం అయినట్లు స్థానికులు తెలిపారు. అదృశ్యశాత్తు ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు. భవనంపై ఉన్న ఎండిన చెట్టుతో ప్రమాదం పొంచి ఉందని. అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించాలని స్థానికులు రైతులకు కోరారు..

గిరిజన దర్బార్‌లో ప్రజల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- **ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో**
- **వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖలకు ఫార్వర్డ్.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన.**



ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్. 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఎటూరునాగారం: గిరిజన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల ద్వారా చర్యలు చేపట్టే ఉద్దేశంతో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను పరిశీలించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత శాఖల అధికారులకు ఫార్వర్డ్ చేసి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దర్బార్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు అందాయి. వీటిని ఎంపీడీఓ కార్యాలయానికి, ముఖ్యంగా వెంకటాపురం ఎంపీడీఓకు ఫార్వర్డ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే టి ఆర్ ఎఫ్ కు సంబంధించిన దరఖాస్తును డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కు పంపించారు. కాంటింజెంట్ వర్కర్ల పెండింగ్ వేతనాల సమస్యపై వచ్చిన దరఖాస్తును కూడా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కు ఫార్వర్డ్ చేశారు.గోవిందరావుపేట మండలం దుంపెల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన టాయిలెట్లు, కిచెన్ షెడ్‌కు సంబంధించిన బిల్లుల చెల్లింపు సమస్యపై వచ్చిన దరఖాస్తును ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌కు పంపించారు. గతంలో జారీ చేసిన మెమో పోయినందున కొత్త మెమో జారీ చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తును టీటీడీఓ , వరంగల్‌కు ఫార్వర్డ్ చేశారు. ఆర్వో ఎఫ్ ఆర్ కు సంబంధించిన సమస్యపై వచ్చిన దరఖాస్తును ఎస్ డి సి , ట్రైబల్ వెల్ఫేర్‌కు పంపించగా, భూ సంబంధిత సమస్యపై వచ్చిన మరో దరఖాస్తును కూడా సంబంధిత శాఖకు ఫార్వర్డ్ చేశారు. డిప్యూటేషన్‌కు సంబంధించిన దరఖాస్తును డిడి , ట్రైబల్ వెల్ఫేర్‌కు పంపించారు. అలాగే బాలాజీనగర్ గ్రామంలో అజ్మీరా వీరన్న పొలం వరకు మట్టి రోడ్డు నిర్మాణం, మురం మంజూరు చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తును ఈ ఈ , ట్రైబల్ వెల్ఫేర్‌కు ఫార్వర్డ్ చేశారు. అదేవిధంగా 1500 మీటర్ల సీసీ డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తును కూడా సంబంధిత అధికారికి పంపించారు. సంద్రగూడెం నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వరకు, బాలాజీనగర్ క్రాస్ వరకు మట్టి రోడ్డు నిర్మాణం, మురం మంజూరు చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తును కూడా ఈ ఈ , ట్రైబల్ వెల్ఫేర్‌కు ఫార్వర్డ్ చేశారు.ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని పీఓ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రతాప్, ఏఓ అనిల్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ డి. జనార్ధన్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ప్రవీనతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన దాక్షాయణి

- **ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అభినందనలు..**
- **తదుపరి పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం కోరిన విద్యార్థిని..**
- **ప్రతిభను అభినందించిన పీఓ**



ఏటూర్ నాగారం. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఎటూరునాగారం: మేడారం ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), ఎటూరునాగారానికి చెందిన విద్యార్థిని దబ్బగట్ల దాక్షాయణి కరాటే క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ప్రాంతానికి గుర్తింపు తీసుకురావడంపై ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అభినందించారు.విశాఖపట్నంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో అక్టోబర్ 24, 25 తేదీల్లో నిర్వహించిన 5వ కే ఎల్ వో సౌత్ జోన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో దాక్షాయణి పాల్గొని ప్రతిభ కనబరిచింది. సబ్ జూనియర్ (12--15 సంవత్సరాలు) బాలికల కుమిటే విభాగంలో పాల్గొన్నట్లు ఆమెకు జారీ చేసిన సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా దాక్షాయణి తన తదుపరి కరాటే పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం అందించాలని పీఓను కోరింది. ఆమె క్రీడా ప్రతిభను అభినందించిన పీఓ, క్రీడల్లో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆదిలాబాద్‌లో జరగనున్న తదుపరి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ఆమె చేసిన విజ్ఞప్తిని పరిశీలనకు తీసుకున్నారు. గిరిజన విద్యార్థుల్లో విద్యతో పాటు క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం, వారికి తగిన అవకాశాలు కల్పించడం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రజా నాయకుడు త్వరగా కోలుకోవాలి

- **బీఆర్ఎస్ శ్రేణుల ఆకాంక్ష**
- **లక్ష్మణ్ బాబు ను పరామర్శించిన మంగపేట బీఆర్ఎస్ నాయకులు..**





ఏటూరునాగారం:. నవంబర్ 02- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రమాదవ శాత్తు కాలు బెణకడం జరిగింది. హైదరాబాద్ లోని ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స తీసుకుని ప్రస్తుతం ఏటూరునాగారంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంగపేట మండల బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెంది, జిల్లా నాయకులు తాటి కృష్ణలి ఆధ్వర్యంలో వెంటనే ఆయన నివాసానికి తరలి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లక్ష్మణ్ బాబు నిత్యం ప్రజా సేవలో ఉండే వ్యక్తి అని, ఆయన ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, మళ్ళీ యధావిధిగా ప్రజల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఆయన పార్టీ శ్రేణులు ఆయన త్వరగా కోలుకుని తిరిగి మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.అనంతరం తెలుగు సంప్రదాయం ప్రకారం ఆయనకు ఎలాంటి దుష్ట శక్తులు, అనారోగ్య సమస్యలు దరిచేరకూడదని బూడిద గుమ్మడికాయతో దిష్టి తీసిలి తమ అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని వేడుకున్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:జిల్లా నాయకులు తాటి కృష్ణ,తాడ్వాయి మాజీ ఎంపీపీ కొండూరి నరేష్, ఎలవర్తి శ్రీనివాస్, నూనె లింగయ్య,ఎండి యునిస్,ఎండి అయుబ్, దంతనపల్లి నరేందర్, చిట్టి మల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాసాచారి, మల్ రెడ్డి సుధాకర్ రెడ్డి,ఎండీ రాజా సాహెబ్,మూగల రమేష్, తుక్కని శ్రీనివాస్,మూగల రాము,సుంకోజు ప్రశాంత్,కొలుకుల దేవా, నిమ్మగడ్డ ప్రవీణ్,గోగు లమూడి తంబి,గొడుగు నరేష్,దూలగొండ సాంబశివరావు,ఎర్ర వెంకటేష్,మంచాల నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు...

ఉద్యోగ భద్రత కల్పించి క్రమబద్ధీకరించాలి : ఏఎండిఆర్ ఫౌండేషన్ ఆదిల్

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు ఫౌండేషన్ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుంది

పాల్వంచ (సూర్యోదయ వార్త ప్రతినిధి)



ఉద్యోగ భద్రత కల్పించి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్ లో గత 21 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు ఏఎండిఆర్ ఫౌండేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సోమవారం ఫౌండేషన్ ప్రతినిధి ఆదిల్ సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆదిల్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు నేటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం విచారకరమన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని, అప్పటివరకు వారికి ఏఎండిఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పెద్దలకు తమ ఫౌండేషన్ తరపున ఉద్యోగుల సమస్యలను తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామన్నారు.

రామప్పలో 11 వ రోజుకు చేరిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ శిక్షణ..

వెంకటాపూర్. ములుగు. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



– ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట రామప్ప లో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ శిక్షణ 11వ రోజుకు చేరుకుంది. కేయూ జియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి. జియో హెరిటేజ్ ప్రదేశాల ఏర్పాటు. భూకంపాల నమోదు విధానంతో పాటు వాటి పరిరక్షణ ఆవేశ్యకతను వివరించారు. అనంతరం పద్మశ్రీ పద్మజా బృందం ను త్య రత్నావళి లోనే పల నృత్య రితులను ప్రదర్శించింది. వాలంటీర్ల గత పది రోజుల శిక్షణ అనుభవాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు..

వెంకటాపూర్ ప్రజావాణి కి 8 వినతులు..

ఎంపీడీవో. మూ డ్ రాజు..

వెంకటాపూర్. ములుగు జిల్లా. నవంబర్ 02 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 8 వినతులు స్వీకరించినట్లు ఎంపీడీవో మూ డ్ రాజు వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి. సంక్షేమ పథకాలకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించు పరిష్కరిస్తామన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు చెందిన 12 మంది అధికారులు పాల్గొన్నారనీ అన్నారు..

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రబల కోసం...



రూ.800 కోట్ల క్లబ్‌లోకి 'జైలర్ 2'..

కోలీవుడ్‌లో రజనీకాంత్ సరికొత్త రికార్డ్!

- ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్లు దాటిన 'జైలర్ 2' వసూళ్లు
- ఈ ఘనత సాధించిన తొలి తమిళ చిత్రంగా సరికొత్త రికార్డ్
- 18 రోజుల్లోనే ఈ అరుదైన మైలురాయిని అందుకున్న సినిమా
- రజనీకాంత్ పాత రికార్డులను సైతం అధిగమించిన వసూళ్లు
- భారత్‌లో రూ. 456 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 18 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్ల వసూళ్ల మార్క్‌ను దాటిన తొలి తమిళ చిత్రంగా ఈ సినిమా రికార్డు నెలకొల్పింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో అక్టోబర్ 15న విడుదలైన ఈ యాక్షన్ కామెడీ సీక్వెల్, వసూళ్లలో తన జోరును కొనసాగిస్తోంది. ప్రముఖ ట్రేడ్ ట్రాకర్ 'సాక్‌నిల్క్' వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 18వ రోజు నాటికి ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 808 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో దేశీయంగా రూ. 456 కోట్ల నెట్ (సుమారు రూ. 534 కోట్ల గ్రాస్) రాబట్టగా, విదేశాల్లో రూ. 273-274 కోట్ల వరకు వసూళ్లు సాధించింది. 18వ రోజైన ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 11.2 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం. ఈ భారీ వసూళ్లతో 'జైలర్ 2' తమిళ చిత్ర పరిశ్రమలో మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది. రజనీకాంత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన '2.0' చిత్రం లైఫ్‌టైమ్ కలెక్షన్లను కూడా ఇది అధిగమించింది. అంతేకాకుండా 'పీకే', 'ఛావా' వంటి చిత్రాల మొత్తం వసూళ్లను కూడా దాటి 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ వారం చివర్లో 'రామాయణ' వంటి భారీ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో 'జైలర్ 2' వసూళ్ల వేగం కొంత తగ్గే అవకాశం ఉంది.



48 ప్రభుత్వ స్కూళ్లను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి

గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యమని వెల్లడి

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం

ప్రముఖ సినీ నటి, సామాజిక కార్యకర్త మంచు లక్ష్మి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నడుం బిగించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్టు ఆమె తెలిపారు. తన 'టీచ్ ఫర్ చేంజ్' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. ఈరోజు సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన మంచు లక్ష్మి... చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ 'టీచ్ ఫర్ చేంజ్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన లక్ష్మి... గ్రామీణ విద్యార్థుల కోసం అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. దత్తత తీసుకున్న పాఠశాలల్లో స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

ప్రేమలో దారుణంగా మోసపోయా

రెజీనా కసాండ్రా



- ప్రేమలో మోసపోయి డిప్రెషన్‌కు గురయ్యానన్న రెజీనా
- 2020లో తన జీవితంలో ఈ చేదు అనుభవం ఎదురైందని వెల్లడి
- ఇతరుల ప్రేమ కన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం ముఖ్యమన్న నటి

విభిన్నమైన పాత్రలతో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రెజీనా కసాండ్రా... తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సంచలన విషయాలు వెల్లడించారు. గతంలో తాను ప్రేమలో దారుణంగా మోసపోయానని, ఆ కారణంగా తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని ఆమె తెలిపారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో నటించిన 'మూకుత్తి అమ్మన్ 2' (తెలుగులో 'మహాశక్తి') చిత్ర ప్రచార కార్యక్రమాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ... "2020లో నా జీవితంలో ఊహించని ఘటన జరిగింది. నేను ప్రేమించిన వ్యక్తి నన్ను మోసం చేయడంతో ఆ బంధం ముగిసిపోయింది. ఆ పరిణామం నన్ను మానసికంగా కుంగదీసింది. చాలా కాలం డిప్రెషన్‌తో బాధపడ్డాను. ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది" అని రెజీనా భావోద్వేగానికి గురయ్యారు. ఈ కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో సహాయపడిందని ఆమె అన్నారు. "ఇతరుల నుంచి ప్రేమను ఆశించే ముందు, మనల్ని మనం ప్రేమించుకోవడం చాలా ముఖ్యం" అని పేర్కొన్నారు. యువతులు లైంగిక వేధింపులు వంటి చేదు అనుభవాలు ఎదుర్కొన్నప్పుడు తమను తాము నిందించుకోవద్దని సూచించారు. బాధను మనసులో దాచుకోకుండా, నమ్మకమైన వారితో పంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సలహా ఇచ్చారు.



'ఓ మైసా రే'.. రష్మిక 'మైసా' నుంచి ఫస్ట్ సింగిల్ విడుదల

నేషనల్ క్రష్' రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'మైసా' నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ విడుదల చేశారు. ఈ సినిమా నుంచి 'ఓ మైసా రే' పేరుతో తొలి పాట లిరికల్ వీడియోను సోమవారం ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మహిళా శక్తిని, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా ఈ పాట సాగుతూ శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ స్వరపరిచిన ఈ గీతానికి, సుప్రసిద్ధ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ శక్తివంతమైన సాహిత్యాన్ని అందించారు. గాయని సింధుజ శ్రీనివాసన్ తన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. కథానాయిక పాత్రలోని ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తిని ఈ పాట ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా, ఈ లిరికల్ వీడియోలో రష్మిక మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. శక్తివంతమైన గోండు గిరిజన మహిళగా ఆమె లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. బృందా మాస్టర్ కొరియోగ్రఫీ పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రొటీన్ పాత్రలకు భిన్నంగా రష్మిక చేస్తున్న ఈ ప్రయోగంపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. 'మైసా' చిత్రాన్ని నవంబర్ 27న తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.